లక్నవరం ఫెస్టివల్‌ను కొనసాగించాలి



నైట్ క్యాంపెయినింగ్‌ను పరిశీలిస్తున్న పీసీసీఎఫ్ సువర్ణ

పీసీసీఎఫ్ సువర్ణ

గోవిందరావుపేట, సెప్టెంబర్ 16 : పర్యాటక ప్రాంతమైన లక్నవరం సరస్సు వద్ద ఎకో టూరిజం ఆధ్వర్యంలో లక్నవరం ఫెస్టివల్‌లో భాగంగా నైట్ క్యాంపెయినింగ్‌కు ఏర్పాట్లు చేయాలని పీసీసీఎఫ్(క్యాంపా) సీహెచ్ సువర్ణ అన్నారు. సరస్సు వద్ద ఉన్న నైట్ క్యాంపెయినింగ్ ప్రాంతాన్ని ఆమెతో పాటు కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా సువర్ణ మాట్లాడుతూ గతంలో ఎకో టూరిజం ఆధ్వర్యంలో నిర్వహించిన లక్నవరం ఫెస్టివల్ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుందని, మళ్లీ పునఃప్రారంభించేలా చూడాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట ఏటూరునాగారం ఎఫ్‌డీవో రమేశ్, పస్రా రేంజ్ అధికారి మాధవీశీతల్, ఎఫ్ ఎస్‌వో వేణుగోపాల్‌రెడ్డి, ఎఫ్‌డీవో దీప్‌లాల్ ఉన్నారు.

ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

కృష్ణకాలనీ/ ములుగు రూరల్, సెప్టెంబర్ 16 : తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల జనచైతన్య యాత్రలో భాగంగా సోమవారం జనచైతన్య యాత్ర ములుగు, భూపాలపల్లి జిల్లా కేంద్రాలకు వచ్చింది. ఈ సందర్భంగా ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్, జయశంకర్ విగ్రహాలకు శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలన్నారు. ఉద్యమకాలను గుర్తించడానికి కమిటీ వేసి, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అలాగే అన్ని జిల్లా కేంద్రాల్లో 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహిళా అధ్యక్షుడు పోతు జ్యోతిరెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షుడు మురారి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, నాయకులు బోయిని రాజయ్య జోగుల సమ్మయ్య, జాగరి అజయ్ యాదవ్, సత్యనారాయణ, సమ్మిరెడ్డి, శేఖర్ బాబర్ పాషా, ఇంతియాజ్, పున్నం రవి, కత్తి సంపత్, సరస్వతి, యశోద, సాంబలక్ష్మి, శారద, పుష్ప, రాజేశ్వరి, గోవింద్‌నాయక్, గోపాల్‌రెడ్డి, సంతోష్, ప్రభాకర్‌రావు, రామాచారి, ఓదెలు, భాస్కర్, ఏడుకొండలు, మల్లయ్య, భద్రయ్య, సంజీవ, నరేందర్, వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

ఆర్టీసీలో 3 వేల పోస్టులు భర్తీ చేయాలి

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 16: మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో 100 నుంచి 120 మంది ప్రయాణిస్తున్నారని, తద్వారా బస్సు డ్రైవర్, కండక్టర్లు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ రాంచందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ఆర్టీసీ డిపో ఆవరణలో తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 49వ ఆవిర్భావ వేడుకలు ఎస్‌డబ్ల్యూఎఫ్ భూపాలపల్లి ఆర్టీసీ డిపో అధ్యక్షుడు సెగ్గం సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాంచందర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్టీసీలో బస్సుల కొరతతో ప్రయాణికులకు సరిపోవడం లేదన్నారు. తద్వారా సిబ్బంది ప్రతిరోజూ 12 నుంచి 13 గంటలు పని చేస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికీ శ్రమ దోపిడే అన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే బస్సుల సంఖ్య పెంచి మూడు వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పొదుపు సంఘాల డబ్బులు ప్రభుత్వం వాడుకుందని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బీఆర్ మొగిలి, సమ్మయ్య, రవి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్16 : ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు చింత సోమరాజు డి మాండ్ చేశారు. సోమవారం మహితాపురం గ్రామంలో ఆయన మాట్లాడు తూ ఏజెన్సీలో గిరిజనేతరుల అక్రమ వలసలు పెరిగాయన్నారు. వాటిని అరికట్టి, 1/70 చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు క్రాంతికుమార్, జగన్, నర్సింహారావు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

మహదేవపూర్/మంగపేట, సెప్టెంబర్ 16 : జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా కేంద్రాల్లో నిర్వహించే తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జన చైతన్య యాత్రకు మహదేవపూర్, మంగపేట మండలాలకు చెందిన ఉద్యమకారులు సోమవారం తరలివెళ్లారు. మహదేవపూర్‌లో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ఎండీ అయుబుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవెందర్, ఇంతియాజ్, అక్రమోద్దీన్, నల్లభూగ ధర్మయ్య, రాజేంద్రాచారి, లింగాల కోటయ్య, రాజమౌళి తరలివెళ్లారు. అలాగే ఫోరం మంగపేట మండల కమిటీ అధ్యక్షుడు గాదె శ్రీనివాస్, నాయకులు కుంట ఏడుకొండలు, కోరం సంతోశ్, చిన్నపెల్లి వెంకన్న, లొడంగి రాజయ్య, సోయం సీతయ్య, శ్రీనివాస్, రాజయ్య, శంకర్, యాకూబ్ పాషా ఉన్నారు.

ర్యాలీ తీస్తున్న ముస్లింలు

ఏటూరునాగారంలో 'మిలాద్ ఉన్ నబీ' ర్యాలీ

ఏటూరునాగారం, సెప్టెంబర్ 16 : మండల కేంద్రంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను సోమవారం నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రాత్రి మసీదులో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త అడుగు జాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సర్దార్ పాషా, గౌస్, హైదర్, ఖలీల్ పాల్గొన్నారు.

19న ఎస్‌జీఎఫ్‌కు క్రీడాకారుల ఎంపిక

గణపురం, సెప్టెంబర్16 : జిల్లా స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 19న మండలకేంద్రంలోని పాఠశాలలో క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఈవో కోడెపాక రఘుపతి తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు జనన ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9:30 గంటలకు హాజరు కావాలన్నారు. ఈ క్రీడల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు.

బేసిక్ పే కట్ చేయవద్దని వినతి

గణపురం, సెప్టెంబర్ 16: వరద బాధితులకు తమ వేతనాల నుంచి బేసిక్ పే కట్ చేయొవద్దని సింగరేణి సర్వే డిపార్ట్‌మెంట్ అధికారులు కేటీకే ఓసీపీ – 3 ఎస్‌వోఎంకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వరద బాధితులకు ఆర్థిక సాయం చేసేందుకు సింగరేణి సంస్థ ప్రతి ఒక్క కార్మికుడి నెల వేతనం నుంచి బేసిక్ పే కట్ చేయాలని చూస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఒకవేళ వరద బాధితులకు సాయం చేయాలనుకుంటే మైన్లపై విరాళాల బాక్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.

'ప్రజాపాలన'కు ఏర్పాట్లు పూర్తి

ములుగురూరల్, సెప్టెంబర్ 16 : ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. మంగళవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఉదయం 9:55 గంటలకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం ప్రజాపాలన దినోత్సవంపై ప్రసంగించనున్నట్లు తెలిపారు. వేడుకలకు ప్రజలు, విద్యార్థులు, అధికారులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

వేడుకలకు ములుగు కలెక్టరేట్‌లో వేసిన ఏర్పాట్లు

దివ్యాంగ క్రీడాకారులకు ఆర్థిక సాయం

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 16 : తెలంగాణ పారా (దివ్యాంగుల) స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 1న హైదరాబాద్‌లో నిర్వహించిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైన టేకుమట్ల మండలం అంకుషా పూర్ గ్రామానికి చెందిన సాదా రఘు, పలిమెల మండలం ముకునూరు గ్రామానికి చెందిన మట్టి సాగర్ త్రో బాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. వీరికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో వారి ప్రయాణ ఖర్చుల నిమిత్తం సింగరేణి భూపాలపల్లి ఏరియా క్రీడాకారులు రూ.12 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు దివ్యాంగ జాతీయ స్థాయి క్రీడాకారుడు సాధా రఘు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామిగౌడ్‌కు అందజేశారు. ఈనెల 21 నుంచి 23 వరకు జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి క్రీడాకారుల సూపర్‌వైజర్ పర్శ శ్రీనివాస్, క్రీడాకారులు రమేశ్, వై తిరుమల, చంద్రశేఖర్, తిరుపతి, ప్రకాష్, రాజమౌళి పాల్గొన్నారు.

భిక్షపతి కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాగజ్యోతి

మృతుడి కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి, సెప్టెంబర్ 16 : మండలంలోని దామరవాయిలో బీఆర్ఎస్ కార్యకర్త మోరే ప్రశాంత్ తండ్రి మోరే భిక్షపతి ఆదివారం మతిస్థిమితం లేని వ్యక్తి చేతిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందగా బాధిత కుటుంబాన్ని సోమవారం పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శించారు. బాధితులను ఓదార్చారు. వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భిక్షపతి మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆమె వెంట నాయకులు దుర్గం రమణయ్య, రమేశ్, జగదీశ్, లక్ష్మీనర్సు, కోటేశ్, రతన్ తదితరులున్నారు.

BOX OFFICE
SHIVATHANDAVAME
3వ వారం
సుదర్శన్
35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC పండీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 2.30,9.30
PRASADS 5.05,10.15
Large Screen:11.35,2.45,8.05
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.40,7.00,10.35
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,4.45,11.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.40,7.25,11.00
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.05,1.10,4.35,7.25,10.50
PVR గలేరియా - పంజాగుట్ట 10.05,1.00,7.25,11.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15,1.15,7.25,11.00
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.25,1.40,7.25,11.00
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 1.00,4.30,11.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.10,7.20,10.55PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.00,7.20,10.20PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,4.30,7.30PM
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.30,6.00,9.30
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
SVC CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.50,7.30PM
Cinepolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.30,7.35,10.40PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.30,7.45PM
INOX సుధ - శాలిబండ 4.30PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.15,2.50,6.25,10.00
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి 11.15,2.50,6.25,10.00
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00,2.35,6.10,9.45
INOX పశ్చవెక్షిప్ మాల్ - కవాడిగూడ 11.35,3.10,6.45,10.20
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.25,3.00,6.35,10.10
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,11.00PM
మీరజ్ సినిమాస్ - ఐడిఏల్ 10.30,4.30,11.00PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30,4.30,11.00PM
SVC శ్రీలక్